॥ ధర్మో రక్షతి రక్షితః ॥

లహరి

(ఆధ్యాత్మిక-సామాజిక దినపత్రిక)

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

పంచాంగం & దినవిశేషాలు

తేదీ: 23 అక్టోబర్ 2026
శుక్రవారం

నేటి పంచాంగం

సంవత్సరం	:	శ్రీ పరాభవ నామ సంవత్సరం
అయనం	:	దక్షిణాయనం | **ఋతువు:** శరద్ఋతువు
మాసం	:	అశ్వయుజ మాసం | **పక్షం:** శుక్ల పక్షం
వారం	:	శుక్రవారం (భృగువాసర:)
తిథి	:	ద్వాదశి మధ్యాహ్నం 2:35 వరకు, అనంతరం త్రయోదశి
నక్షత్రం	:	పూర్వాభాద్ర రాత్రి 9:02 వరకు, ఆ తర్వాత ఉత్తరాభాద్ర
యోగం	:	ధ్రువ రాత్రి 10:08 వరకు, ఆ తర్వాత వ్యాఘాత
కరణం	:	బవ మధ్యాహ్నం 2:35 వరకు, ఆ తర్వాత బాలవ
సూర్యోదయం	:	ఉదయం 6:11
సూర్యాస్తమయం	:	సాయంత్రం 5:49

నేటి కాల విశేషాలు

రాహుకాలం	ఉదయం 10:25 – 11:51
యమగండం	మధ్యాహ్నం 2:47 – సాయంత్రం 4:13
గుళిక కాలం	ఉదయం 7:30 – 8:56
దుర్ముహూర్తం	ఉదయం 8:22 – 9:08; మధ్యాహ్నం 12:15 – 1:01
వర్జ్యం	తెల్లవారుజామున 3:16 – ఉదయం 4:52
అమృత కాలం	మధ్యాహ్నం 12:59 – 2:35

చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 23



1623: రామచరితమానస్ రచయిత, ప్రసిద్ధ హిందీ భక్తి కవి **తులసీదాసు** మరణం.



1923: భారత మాజీ ఉపరాష్ట్రపతి **భైరాన్ సింగ్ షెకావత్** జననం.



1940: బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం **పీలే** జననం.

జాతీయ, అంతర్జాతీయ దినోత్సవాలు



అంతర్జాతీయ మంచు చిరుత దినోత్సవం

అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న మంచు చిరుతలను సంరక్షించాల్సిన అవసరంపై అవగాహన కల్పించే రోజు.

మోల్ డే

రసాయన శాస్త్రంలో కీలకమైన అవోగాడ్రో సంఖ్య (6.02×10^{23}) ప్రాధాన్యాన్ని గుర్తుచేసుకుంటూ అక్టోబర్ 23న విద్యార్థులు, రసాయన శాస్త్ర పరిశోధకులు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

తిరుమలలో వైభవంగా శ్రీవారి పార్వేట ఉత్సవం





తిరుమలలో శ్రీవాది నవరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే సంప్రదాయ పార్వేట ఉత్సవం బుధవారం వైభవంగా జరిగింది. సాధారణంగా మకర సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగనాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అధ్రికమాసం కారణంగా నిర్వహించిన నవరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం కూడా అలయ సంప్రదాయం ప్రకారం పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు.

భారీ వర్షం కారణంగా ప్రాత::కాల ఆరాధన అనంతరం శ్రీ మలయప్పస్వామివారిని తిరుచ్చిపై వైభవోత్సవ మండపానికి తీసుకోచ్చారు. అక్కడ ఆరాధన, నివేదన, హారతి సమర్పించి, ఉభయదారులు, తాళ్లపాకవారు, మదం వారికి సంప్రదాయ మర్యాదలు నిర్వహించారు. అనంతరం స్వామివారు పార్వేట మండపం నుంచి మహాద్వారానికి చేరుకుని, హాతీరాంజీ మఠానికి చెందిన వెత్తాన్ని స్వీకరించి అలయ సన్నిధికి చేరుకోవడంతో ఉత్సవం ముగిసింది.

ముగిసిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమలలో తొమ్మిది రోజులపాటు వైభవంగా జరిగిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి బంగారు తిరుచ్చి ఉత్సవంతో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు శ్రీరామపట్టాభిషేక అలంకారంలో మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముందున తెల్లవారుజామున 3 గంటల నుంచి 6 గంటల వరకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు.